క్లుప్తంగా

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ


లావణ్య

చండూరు(గట్టుప్పల): గట్టుప్పల తహసీల్దారుగా లావణ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు మర్రిగూడ మండలానికి బదిలీపై వెళ్లారు. 11వ తేదీన బదిలీలు జరిగినా 5 రోజుల పాటు నిలిపి, తిరిగి బుధవారం అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో బాధ్యతలు స్వీకరించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు జరుగుతున్నందున గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయిగణేష్ బుధవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నల్లగొండ టౌన్: దాచేపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన దామరచర్ల మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన గిరిజన వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి ఉచితంగా వైద్యం అందించాలని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

పాండు సేవలు చిరస్మరణీయం

మర్రిగూడ: మండల కేంద్రానికి సామాజిక కార్యకర్త నల్లా పాండు చేసిన సేవలు చిరస్మరణీయమని రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన పాండు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లా యాదయ్య, నల్లా వెంకన్న, కొలుకులపల్లి యాదయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన


సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మునుగోడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ నారబోయిన స్వరూపరాణి, ఎంపీపీ స్వామి, తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ విజయ్ ప్రసాద్ పాల్గొన్నారు.

అర్హుల జాబితా విడుదల


అర్హుల జాబితాను వినిపిస్తున్న తహసీల్దార్

కనగల్: మండల పరిధిలోని పానుగోడు గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల జాబితాను తహసీల్దార్ శ్రీనివాసరావు బుధవారం గ్రామసభ ద్వారా గ్రామస్తులకు చదివి వినిపించారు. అనంతరం అభ్యంతరాలను స్వీకరించారు. అర్హత ఉండి దరఖాస్తు చేసుకోలేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి విచారణ చేయనున్నట్లు తెలిపారు. మొత్తం 337దరఖాస్తులకు 65మంది అర్హుల జాబితాను ప్రకటించినట్లు చెప్పారు.

డీలర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్లు

నల్లగొండ టూటౌన్: రేషన్ డీలర్ల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేయాలని రేషన్ డీలర్ల జేఏసీ నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం నల్లగొండలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు వేతనం ఇవ్వాలని, గోదాం పాయింట్లలో వేబ్రిడ్జిలను ఏర్పాటు, డీలర్‌కు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, నాగరాజు, వైద్యుల సత్యనారాయణ, సూర్యనారాయణ ఉన్నారు.

వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

మర్రిగూడ: దామెరభీమనపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మాల్‌లో గల పద్మావతి మల్టిస్పెషాలిటీ ఆస్పత్రి చైర్మన్ రాజవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 110 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేశారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం

- కనగల్ మండల వ్యాప్తంగా నర్సరీల్లో పెరుగుతున్న 3.10 లక్షల మొక్కలు
- పర్యవేక్షిస్తున్న అధికారులు
- వర్షాలు పడగానే నాటేందుకు సమాయత్తం


శాబ్దుల్లాపురం నర్సరీలో పెరుగుతున్న మొక్కలు

కనగల్: వర్షాలు పడితే పెద్దఎత్తున హరితహారం మొక్కలు నాటేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. ఇందుకుగాను నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేస్తున్నారు. హరిత లక్ష్యాన్ని చేరుకుంటే పల్లెలు పచ్చగా మారనున్నాయి. ఈసారి మూడు లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొంటున్నారు.

ఊరికో నర్సరీ..

కనగల్ మండల పరిధిలోని 31గ్రామపంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం హరితహారం కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు కార్యదర్శులను భాగస్వాములను చేసింది. హరితహారం లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. ఎర్రమట్టి, పశువుల పేడ మిశ్రమాన్ని ఉపయోగించి మొక్కలను పెంచుతున్నారు. ఎండ తీవ్రత నుంచి మొక్కలను కాపాడేందుకు షేట్ నెట్స్ వేశారు. అయితే ఈ సారి దానిమ్మ, జామ, గుల్‌మోహర్, కరివేపాకు, మునగ, చింత, బొప్పాయి వంటి పండ్ల మొక్కలతో పాటు శుభాకార్యాల్లో అలంకరణకు ఉపయోగించే సిసోడియా, ప్రజలకు నీడనిచ్చే మొక్కలతోపాటు, ఫలాలను అందించే మొక్కలు పెంచుతున్నారు. అదే విధంగా గోరింటాకు, టేకు, శీషు, మహాగని, టేకోమోర్, పారిజాతం, ఉసిరి, జామ, కర్జూరా, దానిమ్మ, నిమ్మ, బొప్పాయి, వెదురు, మునగ, సంపంగి, మొత్తంగా సుమారు 20రకాల మొక్కలు పెంచుతున్నారు.

ప్రత్యేక చర్యలు..

ఉపాధి హామీలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీల్లో భారీగా మొక్కలను పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి మొక్కనూ కాపాడలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. నర్సరీల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు దృష్టి సారించారు.

ప్రత్యేకంగా దృష్టి సారించాం



పల్లెల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం హరితహారం కార్యక్రమం చేపట్టింది. నర్సరీల్లో మొక్కలను పెంచే కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాం. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం.

– చింతల యాదగిరి, సర్పంచ్, చర్లగౌరారం

ఎండిపోకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నాం



హరితహారంలో నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేస్తున్నాం. నర్సరీల్లో వివిధ రకాల మొక్కలు పెంచుతున్నాం. వర్షాలు పడగానే నాటి, వాటి సంరక్షణ చర్యలు తీసుకుంటాం. మండల వ్యాప్తంగా నర్సరీల్లో 3.10లక్షల మొక్కలు పెరుగుతున్నాయి. ఇవి ఎండిపోకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నాం. 98శాతం నర్సరీల్లో మొక్కలు బతికే విధంగా చూసుకుంటున్నాం.

– సోమసుందర్‌రెడ్డి, ఎంపీడీఓ, కనగల్

ఫిట్‌నెస్ కోసం యువత జిమ్ చేయాలి

- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


జిమ్ చేస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ: యువత ఫిట్‌నెస్ కోసం జిమ్ చేయాలని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీ జిమ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండలో హైదరాబాద్ స్థాయిలో జిమ్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. జిమ్ చేయడంలో ట్రైనర్ల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. తాను కరోనా సమయంలో జిమ్ చేయడం మానివేశానని, తిరిగి ఇప్పుడు ప్రారంభించానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలి


రేగట్టిలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా

కనగల్: మనఊరు– మనబడి పనుల్లో నాణ్యతాప్రమాణాలను పాటించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా అన్నారు. బుధవారం ఆమె మండలంలోని రేగట్టి, కురంపల్లి, జి.యడవల్లి, రాంచంద్రపురం, కనగల్ గ్రామాల్లోని పాఠశాలల్లో కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించి మాట్లాడారు. గడువులోగా పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రేగట్టిలో నిర్మాణం పూర్తయిన పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌ను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఎంపీఓ ముజవుద్దీన్, సర్పంచ్‌లు కడారి కృష్ణయ్య, తలారి కరుణశ్రీరవీందర్, అనిల్ కాంట్రాక్టర్ జెట్టి శ్యాంసుందర్ యాదవ్ పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల చైర్మన్‌లు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నల్లగొండ టూటౌన్: తిప్పర్తి మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లి గ్రామానికి చెందిన సీహెచ్ భిక్షం అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈయనకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీ చెక్కును ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో తన నివాసం వద్ద బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు

- మున్సిపల్ కమిషనర్ రమణాచారి


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్: నీలగిరి మున్సిపాలిటీ పరిధిలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా అవార్డులు అందజేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమణాచారి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ, వార్డు పరిధిలో శానిటేషన్, తాగునీటి సరఫరా, వీధి లైట్లు, క్రమంగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించే వారికి ఉత్తమ అవార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఉత్తమ సమభావన సంఘాలకు, ఉత్తమ వీధి వ్యాపారులకు, ఉత్తమ మిద్దె తోటలు, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి, నర్సరీ, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహించే వారికి అవార్డులు అందిస్తామని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి


రైతుల సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వీరారెడ్డి

కట్టంగూర్: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కట్టంగూర్ మండలంలోని ముత్యాలమ్మగూడెం, ఎరసానిగూడెం, చిన్నపురి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎగుమతులపై జరుగుతున్న నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. కేంద్రాల్లో గోనె సంచులు, మంచినీరు, టెంట్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిర్వహణ కమిటీ టోకెన్ విధానం పాటించకుండా డబ్బులు ఇచ్చిన వారికే కాంటా పెడుతున్నారని, బస్తాకు రూ.4 ఇస్తేనే లారీల లోడింగ్ అవుతుందని ఆరోపించారు. ఆయన వెంట ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, గుండుగుంట్ల రామకృష్ణ, ఉప సర్పంచ్ జాల ఆంజనేయులు, పెంజర్ల కృష్ణ ఉన్నారు.

సంత వేలం సొమ్ముపై డీఎల్‌పీఓ విచారణ


గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ లక్ష్మీనారాయణ

కట్టంగూర్: కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతీ 2022–23కు సంబంధించి సంతవేలం సొమ్ము రికవరీపై బుధవారం డీఎల్‌పీఓ లక్ష్మీనారాయణ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సంతవేలాన్ని కట్టంగూర్‌కు చెందిన నిమ్మనగోటి కిష్టయ్య రూ.23 లక్షలకు వేలంపాట పాడి దక్కించుకున్నాడని, రూ.10 లక్షలు మాత్రమే జీపీకి చెల్లించి మిగతా రూ.13 లక్షలు చెల్లించలేదని తెలిపారు. ఈ విషయమై పూర్తి నివేదికను డీపీఓకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కాగా.. సంత వేలం రికార్డులో రూ.5లక్షలు చెల్లించినట్లు ఉందని, మిగిలిన రూ.18 లక్షలు చెల్లించే విధంగా కిష్టయ్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ చెనగోని సతీష్, వార్డు సభ్యులు డీఎల్‌పీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు కాపుగొంటి గోపి, నిమ్మల యాదయ్య, పొడిచేటి శ్రీకాంత్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యం


మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నకిరేకల్: వరి కోతలు ప్రారంభించి నెల గడుస్తున్నా నేటికీ రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో అధికార యంత్రాంగం వెనుకబడి ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ మండల, పట్టణ కమిటీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. సమావేశాల్లో నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, నాయకులు బొజ్జ చిన వెంకులు, రాచకొండ వెంకన్న, వంటిపాక వెంకటేశ్వర్లు, సాకుంట్ల నర్సింహ, వంటిపాక కృష్ణ, యరుకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

కేతేపల్లి: ఐకేపీలో పని చేస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. 31 రోజులుగా వీఓఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. అనంతరం వారికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ, జటంగి నాగయ్య, గుట్టేటి సైదులు, ఆవుల వేణు, వీఓఏలు సుశీల, సంధ్య, వీరభద్రయ్య, భీమనపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

చిట్యాల: వీఓఏల సమస్యలను సీఎం కేసీఆర్ వెంటనే పరిష్కరించాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. చిట్యాలలో వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వీఓఏలు ఎదుళ్ల లక్ష్మి, అద్దెల ఉమ, ఏడుకొండల వెంకటేష్, అంతటి వినోద, కోనేటి సుస్మిత, ఉయ్యాల శోభ పాల్గొన్నారు.

వీఓఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

మర్రిగూడ: వీఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు కెతావత్ శరత్‌కుమార్ కోరారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న వీఓఏలకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో చంద్రకళ, పద్మ, మంజుల, శోభ, మానస, జ్యోతి, యాదిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


కేతేపల్లిలో బహుమతులు, ప్రశంసా పత్రాలతో క్రీడాకారులు



నకిరేకల్: విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీపీ శ్రీదేవి

మునుగోడు: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ నారబోయిన స్వరూపరాణి, ఎంపీపీ కర్నాటి స్వామి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ విజయ్ భాస్కర్, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీఓ సుమలత, పంచాయతీ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో విజేతలకు బుధవారం జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, చిట్యాల ఎంపీపీ కొలను సునీత బహుమతులు అందజేశారు. వాలీబాల్, కబడ్డీ పోటీల్లో వెలిమినేడు జట్టు మొదటి స్థానం, ఖోఖోలో పెద్దకాపర్తి గ్రామ యువకుల జట్టు మొదటి స్థానం పొందాయి. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.లాజర్, చిట్యాల మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, అర్రూరి లాలమ్మ స్వామి, ఎంపీటీసీ ముద్దసాని సీతా రమణారెడ్డి, పీఈటీ రవీందర్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

చండూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీల్లో భాగంగా విజేతలకు బుధవారం ఎంపీపీ పల్లె కళ్యాణి, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ యాకుబ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ అర్చన, కమిషనర్ మొయిజుద్దీన్, ఎంపీఓ స్వరూపరాణి, కార్యాలయ సిబ్బంది, క్రీడకారులు పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడాపోటీలు

నకిరేకల్: నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో 15వ తేదీన ప్రారంభమైన సీఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీలు బుధవారం ముగిసాయి. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో గెలుపొందిన జట్లకు ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్‌నాయక్, ఎంపీడీఓ అండాలు, పంచాయతీ అధికారి నాగలక్ష్మి, ఎంఈఓ మేకల నాగయ్య, హెచ్‌ఎం పోతుల గోపాల్, పీఈటీలు చింతకాయల పుల్లయ్య, రాపోలు శైలజ, నారగోని లక్ష్మి, జానయ్య, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

కేతేపల్లి: సీఎం కేసీఆర్ క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని కేతేపల్లి జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో విజేతలకు బుధవారం ఆమె బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్‌దీన్‌దయాల్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సర్పంచులు కోట వెంకటేశ్వరావు, బచ్చు జానకీరాములు పాల్గొన్నారు.

కట్టంగూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునీత పోటీలను పరిశీలించారు. వారి వెంట ఫిజికల్ డైరెక్టర్లు విజయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

నార్కట్‌పల్లి: విద్యార్థులు విద్యతోపాటు, క్రీడల్లో రాణించాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నార్కట్‌పల్లిలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీఓ గుండగోని యాదగిరి, ఎంఈఓ నర్సింహ, పీడీ రామస్వామి, పీఈటీలు నాగమణి, శ్రీదేవి, జ్యోజిరాణి, నరేందర్ తదితరులున్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ జూటూరు తారక రామన్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, పీఈటీలు రాంనరేష్, జంగయ్య, నర్సింహ, కోమల్‌కుమార్, వాసుదేవరావు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల: బహుమతులు అందజేస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఎంపీపీ సునీత


చండూరు: బహుమతులు అందజేస్తున్న పల్లె కళ్యాణి, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ


మర్రిగూడ: బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అధికారులు

గొల్ల, కురుమలకు నగదు బదిలీ చేయాలి

మునుగోడు: గొల్ల, కురుమలకు ప్రభుత్వం గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చేపట్టాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. బుధవారం మునుగోడులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గొల్ల, కురుమల అభివృద్ధికి 2017లో గొర్రెల పంపిణీ ప్రారంభించినా ప్రభుత్వం నేటికీ అర్హులకు గొర్రెలు అందించలేదన్నారు. అర్హులకు నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాకు తరలిరావాలని కోరారు. సమావేశంలో నర్సింహ, శ్రీశైలం, అంజయ్య, యాదయ్య, స్వామి, యాదయ్య, భిక్షమయ్య, శ్రీను, లింగయ్య పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

చిట్యాల, కట్టంగూర్, మునుగోడు: వానాకాలానికి సంబంధించి రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చిట్యాల మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, కట్టంగూర్ ఏఓ శ్రీనివాస్, మునుగోడు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్‌లు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. రైతులు చిట్యాల, వెలిమినేడులోని పీఏసీఎస్ కార్యాలయాల్లో, రైతు వేదికల వద్ద ఏఈఓలను, కట్టంగూర్‌లోని ఆగ్రో రైతు సేవా కేంద్రం, మునుగోడులోని పీఏసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకునే పంటలకు అవసరమైన విత్తనాలని ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు అందిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి


ధాన్యం దిగుమతులను పరిశీలిస్తున్న డీఎస్ఓ

హాలియా: కొనుగోలు కేంద్రాల నుంచి లారీల్లో వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి(డీఎస్ఓ) వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం హాలియా మిల్లర్స్ అసోసియేషన్ పరిధిలో ఉన్న వజ్రతేజ, రాఘవసాయి, హరికృష్ణ, శ్రీ బాలాజీ రైస్ మిల్లులను ఆయన పరిశీలించారు. ఆయా రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని రైస్ మిల్లర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎస్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు తమ ధాన్యంలో తేమ, తాలు శాతం ఎక్కువ ఉండకుండా చూసుకొని మిల్లుల వద్దకు తీసుకొస్తే త్వరితగతిన దిగుమతులు జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి ఉన్నారు.

200 మందికి గుండె పరీక్షలు


ఆస్పత్రిలో క్యూలో నిల్చున్న ప్రజలు

నార్కట్‌పల్లి: స్థానిక కామినేని ఆస్పత్రిలో బుధవారం నిర్వహించిన గుండె సంబంధిత క్యాంపులో దాదాపు 200 మందికి ఉచితంగా పరీక్షలు చేసినట్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రంగారావు, మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. 27 మందిని శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్ష

మునుగోడు: మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసి, నిర్మాణ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం 27 రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు, గ్రామ అధ్యక్షుడు వెంకన్న, లక్ష్మయ్య, యాదిరెడ్డి, బుడిగజంగాల సంఘం సభ్యులు రామచంద్ర, సాలయ్య, కలమ్మ, మల్లయ్య, అచ్చమ్మ, రాంమూర్తి, లింగస్వామి పాల్గొన్నారు.


దీక్షలో పాల్గొన్న కళాకారులు